సంపద సృష్టించి పేదలకు పంచిపెడతాం

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం, మంత్రి, ఎమ్మెల్యేలు

బల్మూరు, మే 26 : సంపద సృష్టించి పేదలకు పంచిపెడతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మండలంలోని గట్టుతుమ్మెన్ గ్రామంలో నియోజకవర్గంలో మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్లు, శంకుస్థాపనలు మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలచే కలిసి డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అనంతరం 150 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రైతులకు 24గంటల విద్యుత్ ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.43కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ వికాసం ద్వారా ఉపాధి కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఉమామహేశ్వర ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20లక్షలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం, మంత్రి, అధికారులకు దృష్టికి తీసుకొచ్చారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ ఎంపీ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలకు ప్రధాన పూజారి అని సూచించారు. అనంతరం ఎంపీ మల్లురవి మాట్లాడుతూ.. ప్రధాన పూజారి పూజారులతో పూజలు చేయించడమే పని అన్నారు. ఢిల్లీ నుంచి నిధులను తీసుకొచ్చి ఎమ్మెల్యేలకు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్‌యువవికాసం తదితర పథకాలను అన్నీ కూడా ఎమ్మెల్యేలకే సంబంధం అని నాకేమీ సంబంధం లేదన్నారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే సీఎంఆర్, చైర్మన్లు రాజేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, రజితా మల్లేష్, కలెక్టర్ సంతోష్, ఉన్నతాధికారులు, మాజీసర్పంచ్ బాల్‌నారాయణగౌడ్, తాసీల్దార్ శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, గిరివర్ధన్ గౌడ్, కాశన్న యాదవ్ పాల్గొన్నారు.

రామగిరి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలి

అచ్చంపేట, మే 26 : మైలారం వద్ద నిర్మాణం చేపట్టనున్న ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం ఆపి గత అనేక సంవత్సరాలుగా బల్మూర్ ప్రాంతరైతులు రామగిరిరిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని, రసూల్ చెరువు, తెగిపోయిన చెరువులను రిజర్వాయర్లుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నారని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, కోకన్వీనర్ బాలస్వామి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట కన్వీనర్లు వెంకట్‌గౌడ్, నారాయణ, లక్ష్మీనారాయణ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉమామహేశ్వరం రిజర్వాయర్ నిర్మాణంవల్ల మైలారం, అనంతవరం, బల్మూర్ రైతులు భారీగా భూములు కోల్పోవడం జరుగుతుందని, రామగిరి రిజర్వాయర్ నిర్మాణం చేపడితే పెద్దగా భూములు కోల్పోయే అవకాశం లేదని తెలిపారు. బల్మూర్, అనంతవరం, మైలారం రైతులు ఉమామహేశ్వరం రిజర్వాయర్ వద్దని అనేక ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా ఉమామహేశ్వరం రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు ప్రక్రియ కొనసాగించడం మంచిపద్ధతి కాదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఉమామహేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ ఆలోచన విరమించి రైతాంగం సూచించినట్టుగా రామగిరి, రసూల్ చెరువు, తెగిపోయిన చెరువు రిజర్వాయర్లుగా నిర్మించాలని డిమాండ్ చేశారు.

సివిల్‌ర్యాంకర్‌కు సన్మానం

యశ్వంత్‌ను అభినందిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

వెల్దండ, మే 26 : మండలంలోని పోచమ్మగడ్డతాండకు చెందిన సివిల్‌ర్యాంకర్ యశ్వంత్ నాయక్‌ను మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ సన్మానించారు. ర్యాంక్ సాధించిన యశ్వంత్‌ను ఆయన స్వగ్రామంలో కలిసి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి

తాసీల్దార్‌కు వినతి అందజేస్తున్న సీపీఎం నాయకులు

కల్వకుర్తి రూరల్, మే 26 : రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించి వారిని ఆదుకోవాలని సీపీఎం ఆధ్వర్యంలో తాసీల్దార్ ఇబ్రహీంకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాల ఏటా మూడు విడతలు రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి ఓ విడత మాత్రమే అది కొద్దిమందికే అందించారని విమర్శించారు. రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి సగంమందికి చేయ్యలేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఆంజనేయులు, మల్లయ్య ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలుశిక్ష

కల్వకుర్తి రూరల్, మే 26 : డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్‌లో పట్టుబడిన వ్యక్తికి కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తి కావ్య రూ.100 జరిమానాతో పాటుగారెండు రోజులు జైలు శిక్షను విధించినట్లు ఎస్సై మాధవ రెడ్డిసోమవారం తెలిపారు. ఇటీవల పట్టణంలో నిర్వహించిన వాహనాల తనిఖీలలో చారకొండ మండలం ఎర్రవల్లికి చెందిన సుగురి నరేశ్‌కు రూ. 100 జరిమానాను విధించడంతో పాటుగా 48 గంటలు జైలుశిక్షను విధించారు. వాహనదారులు మద్యంతాగి వాహనాలు నడపొద్దని కోరారు.

బావిలో పడి వ్యక్తి మృతి

వంగూరు, మే 26 : బావిలోపడి వ్యక్తి మృతి చెందిన ఘటన కొండా రెడ్డిపల్లిలో సోమవారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన ప్రవీణ్(32)తనభార్య సుమిత్రతో కలిసి నాగేశ్వర్‌రావుకు చెందిన పొలంలో పనిచేస్తున్నారు. భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో మద్యంమత్తులో వున్న ప్రవీణ్ బావిలోదూకాడు. ఈత రాకపోవడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు వున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ బదావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, మే 26: జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ బదావత్ సంతోష్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీటీ-3 నకిలీ పత్తి విత్తనాల నియంత్రణకోసం పోలీస్, వ్యవసాయశాఖాధికారులతో ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్ టీంలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ నెలకంటే ముందుగానే వర్షాలు పడుతున్నందున వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయని, జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తిసాగు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2 లక్షల 86వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తారని వ్యవసాయశాఖాధికారులు అంచనా వేసినట్లు చెప్పారు. ప్రభుత్వ అనుమతి లేని బీటీ-3 నకిలీ పత్తి విత్తనాలు వంటివి అమ్మడం, విత్తడం, ఎంఆర్‌పీకంటే అధిక ధరలకు అమ్మడం చట్టరీత్యా నేరమన్నారు. అటువంటి వారిపై పదేళ్ల వరకు జైలుశిక్ష, పీడీయాక్టు కేసు నమోదుతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం 24 టాస్క్‌ఫోర్స్ టీంలో జిల్లాలో 733 డీలర్ ఓట్‌లేట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీల్లో కాలం చెల్లిన విత్తనాలు అమ్మినా, నిల్వ ఉంచినా అనుమతిలేని నకిలీ విత్తనాలు అమ్మినా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల్లో సైతం గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, మండల వ్యవసాయాధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు

కలెక్టరేట్‌లో 47 ఫిర్యాదులు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 47 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఫిర్యాదుదారులతో అదనపు కలెక్టర్లు దేవసహాయం, అమరేందర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజావాణిద్వారా వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఎస్పీ కార్యాలయానికి పది..

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 10 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు అదనపు ఎస్పీ రామేశ్వర్‌కు తమ సమస్యలను విన్నవించారు. బాధితులతో సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వెల్దండ, మే 26 : మండలకేంద్రంలో రాంనగర్ కాలనీకి చెందిన కురుమిద్దె జంగమ్మ, పూసలి లక్ష్మయ్య మృతి చెందారు. విషయాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జోగయ్య తెలుసుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి జంగమ్మ రూ.5వేలు, లక్ష్మయ్య రూ.3వేలు కుటుంబాలకు అందజేశారు. అదేవిధంగా సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్‌రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. వారివెంట మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి, నిరంజన్, ఆనంద్, జగన్, రాజు, పుల్లయ్య, రషీద్, తిరుపతిరెడ్డి ఉన్నారు.

నర్సరీలో మొక్కలను సిద్ధం చేయాలి

చారకొండ, మే 26 : గ్రామాల్లో మొక్కలు నాటేందుకు నర్సరీలో మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నర్సరీ, ఉపాధి హామీపనులను ఎంపీవో వెంకటేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వానకాలంలో పంచాయితీలకు ఇచ్చిన టార్గెట్‌ప్రకారం మొక్కలు నాటేందుకు ఉంచాలని చెప్పారు. ఉపాధిహామీ పనులకు కూలీల సంఖ్య పెంచాలని, కూలీలకు నిరంతరం పనులు కల్పించాలని చెప్పారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి గణేశ్ ఉన్నారు.

పూర్వవిద్యార్థులకు ఉపాధి నైపుణ్యశిక్షణ

అచ్చంపేట టౌన్, మే 26 : గురుకుల పాఠశాలల్లో పది, ఇంటర్, ఐటీఐ, ఐఐటీ, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి నైపుణ్య శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య ఓ ప్రకటనలో తెలిపారు.వయస్సు 19నుంచి 25ఏండ్ల మధ్య ఉండాలన్నారు. వివరాల కోసం ఫోన్ నెం.9704550218 సంప్రదించాలని ఆయన కోరారు.

ఈత మొక్కలను పెంచాలి

ఊర్కొండ, మే 26 : మండలంలోని జకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలను సోమవారం ఎంపీడీవో ఈసం క్రిష్ణయ్య తన సిబ్బందితో గ్రామాల్లోని సర్సరీలను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మీనాయక్, ఏపీవో నర్సింహులు, కార్యదర్శులు ముస్థాఫా, పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

లైసెన్స్ సర్వేయర్ శిక్షణ ప్రారంభం

నాగర్ కర్నూల్ రూరల్, మే 26: జిల్లాలోని రైతువేదికలో లైసెన్స్ సర్వేయర్ శిక్షణ కార్యక్రమం, జిల్లా ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ నాగేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమై కొనసాగుతుంది. ఈ శిక్షణలో మొదటిరోజు ల్యాండ్ సర్వేయర్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. ఈ శిక్షణ నేటినుంచి సుమారు 50రోజులుగా కొనసాగుతుందని నాగేంద్రం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ల్యాండ్ సర్వే అధికారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

బిజినేపల్లి, మే 26: రాష్ట్రంలోని వివిధ గురుకుల పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి సోమవారం ప్రకటనలో తెలిపారు. 19 నుంచి 25 సంవత్సరాలలోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రధానంగా పదోతరగతి, ఇంటర్, డిగ్రీ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలో శిక్షణ నైపుణ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలి

- డీఈవో రమేశ్‌కుమార్

ఏకరూప దుస్తులను పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

కల్వకుర్తి, మే 26 : ఏకరూప దుస్తులను మే31వ తేదీలోపు సిద్ధంచేసి పాఠశాలకు పంపించాలని మహిళా సంఘాలకు డీఈవో రమేశ్‌కుమార్ సూచించారు. సోమవారం పట్టణంలో దుస్తులను కుడుతున్న కేంద్రాన్ని సెక్టోరియల్ అధికారి వెంకటయ్యతో కలిసి ఆయన సందర్శించారు. పాఠశాలలు పునఃప్రారంభంరోజున విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు పాఠ్య పుస్తకాలు, నోట్‌పుస్తకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈవోలకు ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల నేతల ముందస్తు అరెస్టు

పోలీస్‌స్టేషన్‌కు తరలించిన ప్రజాసంఘాల నేతలు

అచ్చంపేట రూరల్, మే 26 : ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సోమవారం నియోజకవర్గంలో బల్మూరు మండలం గట్టుతుమ్మన్‌లో పర్యటించడంతో ఆయన పర్యటనలో కాన్వాయ్‌ను అడ్డుకుంటారనే నేపంతో ముందస్తుగా ప్రజాసంఘాల, ప్రతిపక్ష పార్టీల నేతలను తెల్లవారుజామునుంచే పోలీసులు ఇండ్లలోకి మహిళలు అని చూడకుండా అదుపులోకి తీసుకొని అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టుల ద్వారా ప్రశ్నించే గొంతులను ఆపలేరని వారు పేర్కొన్నారు.అలాగే మహిళ కాని స్టేబుల్ చంటిబిడ్డతో విధులు నిర్వహించడం గమనార్హం అరెస్టు అయిన వారిలో మంగ్యానాయక్, బాలాజీ, శ్రీనివాస్‌గౌడ్, జానకి, చందులాల్ చౌహాన్, అమర్, శివచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను అందించాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మెకు దిగిన కార్మికులు

- సమ్మెకు దిగిన మున్సిపల్ కార్మికులు

నాగర్ కర్నూల్ రూరల్, మే 26: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, అలాగే పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్‌కూడా ఇవ్వడం లేదని వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మెరుపు సమ్మెకు దిగారు. రోజుకు లక్షల రూపాయలు ఆదాయంవచ్చే మున్సిపాలిటీలో, పట్టణం శుభ్రంగా ఉంచే కార్మికులకు వేతనాలు ఇవ్వడానికి డబ్బులు లేవని చెప్పడం సరికాదని వారు విమర్శించారు.కార్యక్రమంలో పొదిల రామయ్య, కార్మికులు బాలరాజు, భీముడు, రమేశ్ పాల్గొన్నారు.

జీతాలు మంజూరు చేయాలి

జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యం లో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గతంలో ఎస్ఎస్ కన్సల్టెన్సీ కింద పనిచేసిన కార్మికులకు రెండునెలల పెండింగ్ వేతనాలు చెల్లించకుండా సదరు కాంట్రాక్టర్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, పైగా అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నాడని విమర్శించారు. సూపరింటెండెంట్ రఘును సంప్రదిస్తే, తమచేతుల్లో ఏమీ లేదని చెప్పడం సరికాదని, టెండర్‌దారుని డిపాజిట్ సొమ్మును కార్మికులకు ఇవ్వాలని లేదంటే నిరవధిక సమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, బాలకిష్టమ్మ, రాధ, బాలమణి, రంజాన్‌బీ పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో హీరో అర్జున్‌తో అభిమానులు

అంజన్నను దర్శించుకున్న సినీ నటుడు అర్జున్

అమ్రాబాద్, మే 26 : పదర మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని ప్రముఖ సినీనటుడు హీరో అర్జున్ సోమవారం సందర్శించారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో భాగంగా అంజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు అభిమానులు ఆయనను కలిశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తి, మే 26 : మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాళ్ల వెంకటయ్య కుటుంబానికి సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. భవన కార్మికుడైన వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశ్ ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకులతో పాటు ట్రస్ట్ సభ్యులు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్, భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, జంగయ్య, వెంకటయ్య, గోపాల్, ప్రభాకర్, అంజి, శ్యాం,హరీష్, రమేశ్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

తొలి తెలంగాణ ఉద్యమకారిణి లలిత

పెద్దకొత్తపల్లి, మే 26 : మండల కేంద్రంలో సోమవారం బీసీ జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ తొలిఉద్యమ కారిణి బెల్లిలలిత వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ చైతన్య వేదిక నాయకులు డాక్టర్ అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో వైస్‌చైర్మన్ రాజు, మాజీ ఎంపీటీసీ కర్ణ, స్వామి, జాగృతి నాయకులు ప్రవీణ్, వీరయ్య యాదవ్ ఉన్నారు.

పీవీసీ పైపులను సద్వినియోగం చేసుకోవాలి

లింగాల, మే 26 : ప్రతి నీటి చుక్క సాగుకు ఎంతో అవసరమని పీవీసీ పైపులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డబ్ల్యూఎల్ఎఫ్ సంస్థ సభ్యుడు శ్రీనివాస్, చరణ్ అన్నారు. సోమవారం మండలంలోని అప్పాయిపల్లిలో వాటర్ లైఫ్ హెడ్స్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పీవీసీ పైపులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతులు నిరంజన్, యాదయ్య,కృష్ణయ్య పాల్గొన్నారు.

పాలిసెట్ ర్యాంక్ విద్యార్థులకు సన్మానం

కొల్లాపూర్ రూరల్, మే 26 : పట్టణంలోని జెడ్పీ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాలిసెట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానించారు. పదో 572 మార్కులతో జిల్లాస్థాయిలో రెండోస్థానం సాధించిన వెంకటేశ్‌కు పాలిసెట్‌లో 57వ ర్యాంక్ టీజీఆర్‌జేసీ సెట్‌లో 16వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం హెచ్ఎం శోభారాణి పలువురు విద్యార్థులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు మెడికల్ కిట్లు అందజేత

గర్భిణులకు మెడికల్‌కిట్లను అందజేస్తున్న రమేశ్‌గౌడ్

వెల్దండ, మే 26 : తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండాలన్నదే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఉద్దేశమని ట్రస్ట్ సభ్యుడు సిద్ధగోని రమేశ్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని అజిలాపూర్, కుందారంతండా, లాలుతండాలో గర్భిణులకు మెడికల్‌కిట్లను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్‌గౌడ్, బుడ్డరాములు, ఆర్కేగౌడ్, కుమార్, ఖాజీబీ, నరసింహ, జాఫర్ ఆశ వర్కర్లు ఉన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలన

వంగూరు, మే 26 : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ఇంటర్ నేషనల్ స్కూల్ నిర్మాణానికి సోమవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సభ్యుడు వెంకటేశ్, జోత్స్న శివారెడ్డిలతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అంతకుముందు నిర్వహించిన పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని పలువురి సలహాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో డీఈవో రమేశ్‌కుమార్, ఎంఈవో మురళీ మోహనచారి, సీఎంవో వెంకటయ్య, ఎంపీడీవో బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంటల సాగుపై అవగాహన

తాడూరు, మే 26: రైతులు సాగు చేస్తున్న పంటల్లో మోతాదుకు మించి యూరియాను వాడడం మూలంగా పంటల్లో చీడపీడల బెడద ఎక్కువగా ఉండి తద్వారా పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉంటుందని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీరాం అన్నారు. సోమవారం మండలంలోని భలాన్‌పల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలో రైతులకు పంటల సాగుపై ఎరువుల వినియోగం, రసాయనాల వాడకం వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో సందీప్‌కుమార్‌రెడ్డి, ఏఈవో సందీప్, రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారుల డుమ్మా..!

ప్రజావాణిలో ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు

కొల్లాపూర్ రూరల్, మే 26 : సోమవారం ప్రజావాణిలో ఖాళీకుర్చీలతో దర్శనమిచ్చాయి. కార్యాలయానికి ప్రజలు తమ సమస్యలను వినతులను అందజేస్తారు. కానీ తాసీల్దార్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఫిర్యాదుదారులు అధికారులు రాక పోయేసరికి ప్రజలు అసహనానికి గురయ్యారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

వెల్దండ, మే 26 : విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. బాధిత రైతుతెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని రావిచెట్టు బాతండాకు చెందిన మున్ననాయక్‌కు చెందిన ఆవు తన వ్యవసాయ పొలంలో మేపుతుండగా కిందకు వేళాడుతున్న విద్యుత్‌వైర్లకు ప్రమాదవాశాత్తు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.

వీటి విలువ రూ.80వేలు ఉంటుందని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

వెల్దండ : కొత్రలో ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు

ఉప్పునుంతల, మే 26 : ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని బాలుర ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు అన్నారు. సోమవారం మర్రిపల్లి రహదారిలో గల ప్రధానకూడలి వద్ద హెచ్ఎం అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం (పీటీఎం) నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్, చందన, సంగీత, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అరుణ, అంగన్‌వాడీ టీచర్ పద్మ, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో బట్టీ ఉండదు

పెద్దకొత్తపల్లి, మే 26 : ప్రభుత్వ పాఠశాలల్లో బట్టీ చదువులు ఉండవని పిల్లలకు మెరుగైన విద్య అందుతోందని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని బీసీ కాలనీలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ బాలమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

కుడికిల్లలో బడిబాట

కొల్లాపూర్ రూరల్, మే 26 : మండలంలోని కుడికిల్ల గ్రామ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చెన్నయ్య ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, దళిత నాయకుడు దాసు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా చదువు చెబుతాం

వెల్దండ, మే 26 : ప్రైవేట్‌కు దీటుగా చదువు చెబుతామని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని మండలంలోని కొత్ర గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం కొత్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపా